మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 29.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 354 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

గురువారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-46. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 11-18 వరకు. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 10-38 వరకు. వర్జ్యం: ఉదయం 8-13 నుంచి ఉదయం 9-41 వరకు. రాహుకాలం: పగలు 1-51 నుంచి పగలు 3-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-03 నుంచి ఉదయం 10-55 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-16 నుంచి సాయంత్రం 4-08 వరకు. అమృతకాలం: పగలు 1-24 నుంచి పగలు 2-53 వరకు.

# బొంకుల బాబు బడాయి



రెండు నాలుకల చంద్రబాబు మరోసారి రెండు కండ్ల సిద్ధాంతాన్ని బయటకు తీశారు. బడాయిల బాబు మరోసారి బొంకుల పురాణం వినిపించారు. నదుల అనుసంధానం పేరుతో మరోసారి తెలంగాణను ఎండబెట్టి, గోదావరిని కొల్లగొట్టడానికి బనకచర్ల బాగోతం మొదలు పెట్టిన చంద్రబాబు నోట సరికొత్తగా 'తెలుగు నేలకు జల హారతి' అనే వినూత్న పదం పురుడుపోసుకున్నది. ఆయన దృష్టిలో తెలుగు నేల అంటే ఆంధ్రప్రదేశ్ అని మనం అర్థం చేసుకోవాలి. అంటే ఆంధ్రప్రదేశ్‌కు జలహారతి అన్నమాట. ఆంధ్రాకు గోదావరి నీళ్లు ఎత్తుకుపోయే తరుణం సమీపించగానే 'సమ న్యాయం' రాగం అందుకున్న బాబు పాత సంగతులన్నీ మరిచిపోయారు.

తానెప్పుడూ కాళేశ్వరాన్ని వ్యతిరేకించలేదని, గోదావరి మీద ప్రాజెక్టులను వ్యతిరేకించలేదంటూ బడాయిలు మొదలుపెట్టారు. అంతేకాదు.. మొన్నటిదాకా హైదరాబాద్‌ను తానే కట్టిన అని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు మరో అడుగు ముందుకు వేశారు. 2014 తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం పెరగడానికి 2004లోనే గద్దె దిగిపోయిన తాను నాంది పలికానంటూ వింత వ్యాఖ్యలు చేశారు. 'అంతా నాదే' అనే తన సొంత డబ్బాకు కాదేదీ అనర్హం అని నిరూపించుకున్నారు.

## తెలంగాణ తల'సిరి'ని పెంచింది ఆయనేనట!

## మన గోదావరి ప్రాజెక్టులను అడ్డుకోనేలేదట!

### తెలుగు నేల అంటూ రెండుకండ్ల సిద్ధాంతం

**2014-2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులపై చేసిన ఫిర్యాదులు కొన్ని...**

| | |
|---|---|
| 13.06.2018 | కాళేశ్వరం ప్రాజెక్టు |
| 01.07.2017 | డిండి, పాలమూరు-రంగారెడ్డి, భక్త రామదాసు |
| 07.04.2017 | తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం |
| 19.03.2017 | భక్త రామదాసు ఎత్తిపోతల పథకం |
| 08.02.2017 | ఎస్సారెస్పీ-1, సీతారామ, ప్రాణహిత-చేవెళ్ల, వరద కాల్వ |
| 31.01.2017 | ఎస్సారెస్పీ-1, సీతారామ, ప్రాణహిత-చేవెళ్ల, వరద కాల్వ |
| 24.04.2016 | పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు పనులు నిలిపివేయాలంటూ కేంద్రానికి చంద్రబాబు స్వయంగా లేఖ |
| 08.02.2016 | పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు |
| 07.11.2015 | లోపభూయిష్టంగా ఉన్న కల్వకుర్తి ప్రాజెక్టుకు నీటి కేటాయింపు పెంచారంటూ.. |
| 01.08.2015 | పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు |
| 11.06.2015 | పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు |

- నాడు తెలంగాణ ప్రాజెక్టులకు అడుగడుగునా అడ్డుపుల్ల
- 2014-2019 మధ్య కేంద్రం, బోర్డులకు ఫిర్యాదులు
- కాళేశ్వరం సహా ప్రతి ప్రాజెక్టుపైనా విషం చిమ్మిన బాబు
- తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఏపీలో తీర్మానం
- తానే శంకుస్థాపన చేసిన దేవాదులపైనా అదే ఏడుపు
- మండిపడుతున్న రాష్ట్ర సాగునీటిరంగ విశ్లేషకులు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మే 28 (నమస్తే తెలంగాణ): అబద్ధానికి అంగీ, లాగు తొడిగితే చంద్రబాబు రూపాన్ని సంతరించుకుంటదని తెలంగాణవాదులు, రాజకీయ విశ్లేషకులు ఎద్దేవా చేస్తుంటారు. చంద్రబాబు తాజా ప్రవర్తన దీనికి మరో ఉదాహరణగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే ఏపీ సీఎం చంద్రబాబు విషం చిమ్మడం మొదలుపెట్టారు. అధికారంలో ఉన్న ఐదేండ్లపాటు తెలంగాణ ప్రాజెక్టులపై ఫిర్యాదులు చేశారు. కానీ, 2వ పేజీలో



# ఇంత ఇసం పోసి పో!

## రేవంతొచ్చి ఎవుసం నాశనం జేసిండు

- ఎన్నికల ముందు ఎన్నెన్ని జెప్పినవ్
- ఇప్పుడు ఎందుకు ముంచుతున్నవ్
- అసలు ఇసొంటోనివి ఎందుకచ్చినవ్
- నీ గెలుసుడుకు గత్తర రాను..
- నువ్వు మనిషివైతే మా గోస చూసి పో
- కేసీఆర్ ఉన్నప్పుడే అంతా మంచిగుండె
- మహిళా రైతు జంగా నరసవ్వ ఆవేదన
- మొలకెత్తిన వడ్లను చూపుతూ ఆక్రోశం

- కాళ్మొక్తం సారూ.. వడ్లు కొనండి — మహబూబాబాద్ నర్సింహులపేటలో తహసీల్దార్ కాళ్లపై పడి విలపించిన రైతు
- ధాన్యం కొనకపోతే సచ్చిపోతా — సూర్యాపేట జిల్లాలో పురుగుమందు డబ్బాతో బైఠాయించిన రైతు సైదమ్మ
- కాంటా పెడ్తలేరని ధాన్యానికి నిప్పు — నిర్మల్ జిల్లా ముక్తాపూర్‌లో ఘటన

*కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా బతుకులు బంగారం లెక్క ఉండె. కాంగ్రెసోళ్లు వచ్చి ఎవుసాన్ని నాశనం జేసింద్రు. అట్ల చేస్తం.. ఇట్ల చేస్తమని ఎన్నెన్ని చెప్పినవ్.. ఇప్పుడు మమ్ముల్ని ఎందుకు గోస వుచ్చుకుంటున్నవు. ఏం జేస్తనని వచ్చినవ్? ఇప్పుడేం జేస్తున్నవ్? నీ చేసుడుకు గత్తర రాను.. ఇసొంటోనివి ఎందుకొచ్చినవ్? మాకు ఇంత ఇసం పోసి పో.. ఎనెన్ని చెప్పినవ్.. ఎందుకు మమ్ముల ముంచుతున్నవ్. నువ్వు మనిషివైతే ఇటోసారి వచ్చి మా పంటలు చూసి మాట్లాడు. కౌలుకు చేసుకుంటున్నం.. లాగోడి ఎవలు కట్టాలె? లేనోళ్లం. పిల్లల ఫీజులు కట్టుడెట్ల? కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతుబంధు వచ్చింది, పింఛన్ వచ్చింది. ఇప్పుడవి ఏడవోయినయ్?*

**- రైతు జంగా నరసవ్వ ఆక్రోశం**

కరీంనగర్, మే 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన రైతు జంగా నరసవ్వ ఏడెకరాల్లో వరిసాగు చేసింది. వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే కొనేవారు లేక రోజుల తరబడి నిరీక్షించింది. ఈ నేపథ్యంలో అకాలవర్షానికి వడ్లు మొలకలు వచ్చాయి. తడిసిన ధాన్యాన్ని చూసి తల్లడిల్లిన నరసవ్వ ప్రభుత్వాన్ని తూర్పారబట్టింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ చూసినా కల్లాల్లో రైతుల నుంచి ఇదే ఆగ్రహం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో 90శాతం ధాన్యం కొనుగోలు చేశామని 5వ పేజీలో

## మేడిగడ్డపై ఎన్డీఎస్‌ఏ రిపోర్టు ఔట్.. మరో కమిటీ ఇన్

# కొత్త నాటకం!

### ఎల్ అండ్ టీ లేఖతో సర్కారులో కుదుపు




- కమిటీ పేరిట సర్కారు సెకండాఫ్ రాజకీయ డ్రామా!
- ఎన్డీఎస్‌ఏ నివేదిక పేరిట ఏడాదిన్నరపాటు డ్రామాలు
- నీటిని ఎత్తిపోయక పంటలను ఎండబెట్టిన సర్కారు
- తుది నివేదికతో చేతులు దులుపుకొన్న కేంద్ర సంస్థ
- అదో డొల్ల నివేదికని దిమ్మతిరిగేలా ఎల్ అండ్ టీ లేఖ
- ఏం చేయాల్నో.. ఎట్ల చేయాల్నో చెప్పాలని ప్రశ్న
- చేసేదిలేక పునరుద్ధరణకు సర్కారు నిపుణుల కమిటీ
- పునరుద్ధరణపై ఎన్డీఎస్‌ఏకే స్పష్టతలేదన్న నిపుణులు




ఎన్డీఎస్‌ఏ నివేదికను తప్పుపడుతూ ప్రభుత్వానికి ఎల్ అండ్ టీ రాసిన లేఖ

**కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తనాటకానికి తెరలేపింది. ఎన్డీఎస్‌ఏ చెప్పినట్టు చేస్తామని ఏడాదిన్నరపాటు సాగదీసింది. తీరా రిపోర్ట్ వచ్చి నెల రోజులు గడిచినా ముందడుగు వేయడం లేదు. తాజాగా నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ఎదురుతిరిగింది. పరీక్షలు చేయకుండానే నివేదిక ఎలా సిద్ధం చేస్తారంటూ ఎన్డీఎస్‌ఏ గాలి తీసేసింది. దీంతో రిపోర్ట్ విశ్వసనీయత కోల్పోయింది. దిక్కుతోచని పరిస్థితిలో పడిన ప్రభుత్వం కొత్తడ్రామా మొదలుపెట్టింది. పునరుద్ధరణ కోసమంటూ మరో కమిటీ వేసేందుకు సిద్ధమైంది.**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మే 27(నమస్తే తెలంగాణ): 'మేం ఇంజినీర్లం కాదు.. మేడిగడ్డ పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్డీఎస్‌ఏ నివేదిక వచ్చిన తర్వాతనే ఆలోచిస్తం. వాళ్లు సూచించినట్టే మరమ్మతులు చేస్తం. అప్పటివరకు మేం ఎవరు చెప్పినా వినదలచుకోలేదు'.. మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణపై సీఎం 2వ పేజీలో




లండన్‌లో యూకే ఎన్నారైలతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఎన్డీఎస్‌ఏ కాదది.. ఎన్డీఏ నివేదిక!

- కాంగ్రెస్, బీజేపీవే చీప్ పాలిటిక్స్!
- ఎన్డీఎస్‌ఏ నివేదికను ఎల్‌అండ్‌టీ సంస్థ తిరస్కరించడం ఆ పార్టీలకు చెంపపెట్టు
- అశాస్త్రీయ పద్ధతుల్లో రిపోర్ట్ ఇచ్చిందని బీఆర్‌ఎస్ చేస్తున్న వాదనే నిజమైంది
- రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి
- మేడిగడ్డకు రిపేరు చేయాలి : కేటీఆర్ 2

### 'మేడిగడ్డ'కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి



మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లను నింపాలి

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ 2

### మహబూబ్‌నగర్‌కు ట్రిపుల్ ఐటీ

మూడు కోర్సులు, 180 సీట్లు

ఈ విద్యాసంవత్సరమే మొదలు

మొత్తం సీఎస్‌ఈ సీట్లతోనే కొత్త క్యాంపస్

కోర్ కోర్సులను ప్రోత్సహిస్తామని మాట తప్పిన రేవంత్ సర్కారు 11

### రాష్ట్రమంతటా నైరుతి విస్తరణ

రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు

వాతావరణ శాఖ వెల్లడి 12

### వరికి మద్దతు రూ.69 పెంపు

14 వానకాల పంటలకు ఎంఎస్పీ ప్రకటించిన కేంద్రం

కేసీసీ రుణాలపై వడ్డీ రాయితీ కొనసాగింపు 7

## పారిశ్రామికం డీలా

- ఎనిమిది నెలల కనిష్ఠస్థాయికి పడిపోయిన వృద్ధి
- ఏప్రిల్ నెలలో 2.7 శాతంగా నమోదైన ఐఐపీ
- గతేడాదితో పోలిస్తే సగానికి పడిపోయిన ప్రగతి



పారిశ్రామిక రంగం డీలా పడింది. మోదీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు తీసుకుంటున్న చర్యలు ఉత్తవేనని తేలిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని కేంద్ర సర్కారు చెప్తున్న మాటలకు, గణాంకాలకు పొంతనలేకుండా పోయింది. మొన్నటికి మొన్న కీలక రంగాలు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోగా..తాజాగా పారిశ్రామిక రంగం ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఏప్రిల్ నెలకుగాను పారిశ్రామిక రంగంలో వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. తయారీ రంగంలోపాటు గనులు, విద్యుత్తు రంగాలు నిరాశాజనక పనితీరుతో ఐఐపీ డీలా పడింది. 8

## 'కేబుల్' భారం కాంట్రాక్టర్లపైకి!

- సంచలనంగా మారిన 'నమస్తే' కథనం
- అత్యవసరంగా సమీక్ష నిర్వహించిన సీఎండీ
- 33 కేవీ కేబుల్ నిల్వ, పనులపై ఆరా
- 'మిస్టర్ 10%' నుంచి తప్పించుకునేందుకు ఎత్తుగడ
- కేబుల్‌ను కాంట్రాక్టర్లే కొనాలన్న అధికారులు
- జేబీఎస్ పనులను వారంలో పూర్తిచేయాలని ఏజెన్సీకి ఆదేశం
- మాకేం సంబంధం లేదన్న కాంట్రాక్టర్లు
- కొడంగల్‌కు 40 డీటీఆర్‌లు కేటాయించడంపై కొత్త వివాదం 14

- ఇది దుబారా కాదు!



## సీఎం కోసం చార్టెర్డ్ ఫ్లైట్?

- ఢిల్లీ టూర్ల కోసం కొనాలని నిర్ణయం
- విమానం ఎంపికకు ప్రత్యేక కమిటీ

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ టూర్ల కోసం రూ.150 కోట్ల విలువ చేసే చార్టెర్డ్ ఫ్లైట్ కొనుగోలు చేయాలని రేవంత్‌రెడ్డి సర్కారు నిర్ణయించినట్టు తెలిసింది. హైదరాబాద్ నుంచి వారానికి మూడు నాలుగుసార్లు హస్తినకు చక్కర్లు కొడుతున్న రేవంత్‌రెడ్డి.. ప్రత్యేక విమానం కొనాలని యోచిస్తున్నట్టు సమాచారం. కమర్షియల్ విమానాల్లో వెళితే ఆలస్యమవుతున్నదని ప్రభుత్వ తరఫున చార్టెర్డ్ ఫ్లైట్ కొనడానికి రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది. విమానం 6వ పేజీలో

# యంగ్ బడితో 'తొండాట'



### అంచనాల పెంపుపై అనేక అనుమానాలు

- ఏడాది లోపే రూ.85 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెరిగిన అంచనాలు
- మంత్రుల నియోజకవర్గాల్లోనేమో రూ.130 -140 కోట్లతో నిర్మాణం
- ఇప్పుడేమో రూ. 200 కోట్లకు జీవోలు - ఇలా పెరగడం వెనుక మతలబేంది?
- 78 గురుకులాలకేమో 16వేలకోట్లు - 26 వేల బడులకేమో 23వేల కోట్లా?
- సర్కారు బడులు, గురుకులాలకు లేని పైసలు..యంగ్ బడులకు ఎక్కడివి?

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పేరిట ఏం జరుగుతున్నది? నిర్మాణ వ్యయం రాకెట్ వేగంతో ఎందుకు పెరిగింది? అడ్డగోలుగా అంచనాల పెంపు వెనుక మతలబేంది? దీని వెనుక ఎవరున్నారు? ఎవరి ప్రయోజనాల కోసం అంచనాలు పెంచారు? యంగ్ బడుల అంచనాలు పెంచి భారీ దోపిడీకి ప్లాన్‌వేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివెనుక వేల కోట్ల కుంభకోణం దాగి ఉందన్న ఆరోపణలొస్తున్నాయి. రాష్ట్రం ప్రభుత్వం ఈ ఏడాది 78 యంగ్ ఇండియా 6వ పేజీలో

### వ్యయం పెంచు.. కమీషన్ దంచు!

- ఇదేనా కాంగ్రెస్ మార్కు ప్రజాపాలనా?
- కోట్లకు కోట్లు పెంచడం కాంగ్రెస్‌కే చెల్లింది
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం 6

- దామగుండంలో పర్యావరణ విధ్వంసం 5





నిన్నటికి నిన్న కంచ గచ్చిబౌలి భూముల్లో పచ్చదనాన్ని నాశనం చేసి మూగజీవాల ఉసురు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలోనూ పర్యావరణ విధ్వంసాన్ని కొనసాగిస్తున్నది. నేవీరాడార్ సిగ్నల్ కేంద్రం కోసం అడవులను అప్పగించి చెట్లు, మూగజీవాల రక్షణను గాలికొదిలేసింది. ఫలితంగా వందలాది చెట్లు ఎండిపోగా గూడు చెదిరిన జింకలు కుక్కలకు ఆహారమవుతున్నాయి.

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹72 | 115 | 199 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 137 | 226 |

Conditions Apply

Issued in the interest of consumers